హెల్త్ ఫ్రీడమ్ కార్డ్‌తో
వైద్య ఖర్చుపై రాయితీ

లయన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ వెలగపూడి ఉమామహేశ్వరరావు

విశాఖపట్నం, జననేత న్యూస్:



లయన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఈనెల 15వ తేదీ నుంచి హెల్త్ ఫ్రీడమ్ కార్డ్‌ను అందుబాటులోకి తెస్తున్నట్టు లయన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ వెలగపూడి ఉమామహేశ్వరరావు తెలిపారు. నాణ్యమైన వైద్యం, ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు ఈ కార్డును అమలులోకి తెస్తున్నట్టు తెలిపారు. వంద రూపాయలు నామమాత్రపు రిజిస్ట్రేషన్ ఫీజుతో కార్డు తీసుకున్న వారు ప్రత్యేకమైన డిస్కౌంట్లు పొందవచ్చన్నారు. హెల్త్ ఫ్రీడమ్ కార్డును చూపించడం ద్వారా మందుల కొనుగోలుపై 10% వరకు, ల్యాబ్ టెస్టులపై 20%, ఇన్-పేషెంట్ సేవలు 20% వరకు రాయితీ పొందవచ్చన్నారు. మరిన్ని వివరాల కోసం 0891-2543214, 2503228 9182455770ను సంప్రదించాలని కోరారు.